## క్లుప్తంగా

### దండేపల్లి తహసీల్దార్‌గా రోహిత్


రోహిత్

దండేపల్లి: దండేపల్లి తహసీల్దార్‌గా రోహిత్ దేశ్‌పాండే శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సంధ్యారాణి వేమనపల్లికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కుమురం భీం ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా పనిచేసిన రోహిత్‌దేశ్‌పాండే ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈమేరకు ఆయన విధుల్లో చేరారు. భూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు.

### సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు


పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి: పట్టణంలో సీఐటీయూ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఆ సంఘం పట్టణ నాయకుడు సుమన్ ఎగురవేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రమణ, యాకూబ్, అశోక్, ప్రభాకర్, కమల్, నాగరాజు, రాజమౌళి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: సీఐటీయూ ఆవిర్భావ వేడుకలను శ్రీరాంపూర్‌లో ఆ యూనియన్ నాయకులు నిర్వహించారు. బస్టాండ్ వద్ద గల ఆ కార్యాలయంలో యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు బాలాజీ.. జెండావిష్కరించారు. నాయకులు శ్రీనివాస్, సుధాకర్, సాయిల శ్రీనివాస్, వెంకటరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

### పాఠ్యపుస్తకాల పంపిణీ షురూ


పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో మల్లేశం

తాండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం ఎంఈవో మల్లేశం పాఠశాలల వారీగా పుస్తకాలను సంబంధిత ఉపాధ్యాయులకు అందజేశారు. 2025–26 విద్యాసంవత్సరంలో 1 నుంచి పదో తరగతి వరకు 90 శాతం పాఠ్యపుస్తకాలు మండలానికి చేరుకున్నాయని ఎంఈవో ప్రకటించారు. వీటిని ఆయా పాఠశాలలకు సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జన్నారం: పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్న రోజే విద్యార్థులకు పుస్తకాలు అందజేసేలా ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని ఎంఈవో విజయ్‌కుమార్ అన్నారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన మంజూరైన పుస్తకాలను శుక్రవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారు.

### డ్యాన్స్‌పోటీల్లో ప్రతిభ

బెల్లంపల్లి: ఖమ్మం జిల్లా మహబూబ్‌నగర్ మొనప్ప గుట్ట మునేశ్వర స్వామి ఆడిటోరియంలో గురువారం జరిగిన నృత్య పోటీల్లో టెక్నో డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ధూమ్ డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో హైదరాబాద్ బ్రాంచ్ టెక్నో డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. జూనియర్ సోలో విభాగంలో జరిగిన పోటీల్లో మహిమ ప్రథమ బహుమతి సాధించగా, జూనియర్ డ్యూయెట్ విభాగంలో ప్రణవ్, అనన్య ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. జూనియర్ గ్రూప్ విభాగంలో ప్రథమ బహుమతితో పాటు మెగా చాంపియన్ షిప్ సాధించారు. వీరికి రూ.5వేల నగదు బహుమతి అందజేశారు. కొరియోగ్రాఫర్ మంతెన శివ, టెక్నో డ్యాన్స్ అకాడమీ గ్రాండ్‌మాస్టర్ హన్మాండ్ల మధు, జిల్లా నృత్యకళా సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్‌లు వారిని అభినందించారు.

### సీపీఐ మహాసభ విజయవంతం చేయండి


మాట్లాడుతున్న నాయకులు

రామకృష్ణాపూర్: సీపీఐ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ మూడవ మహాసభను వచ్చే నెల 1న నిర్వహిస్తున్నామని ఈ సభను విజయవంతం చేయాలని పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగయ్య, సత్యం కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని 22 బస్తీల్లో బస్తీశాఖ నూతన కమిటీల నియామకం పూర్తయిందని మహాసభ సందర్భంగా పార్టీ పట్టణ నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పాల్, సంపత్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం ఎవరికో?

- గ్రామాల వారీగా వేరుచేసిన దరఖాస్తులు
- ప్రాథమిక పరిశీలన పూర్తి
- సిబిల్ స్కోర్ పరిశీలనకు సమీప బ్యాంక్‌లకు..
- అర్హులను గుర్తించేందుకు అధికారుల కసరత్తు


కార్పొరేషన్ల వారీగా దరఖాస్తులు వేరుచేస్తున్న సిబ్బంది (ఫైల్)

**దండేపల్లి మండలంలో వచ్చిన దరఖాస్తులు**

| | |
|---|---|
| ఎస్సీ | 949 |
| ఎస్టీ | 312 |
| బీసీ | 1850 |
| ఈబీసీ | 23 |
| మైనార్టీ | 40 |
| క్రిస్టియన్ మైనార్టీ | 6 |
| మొత్తం | 3180 |

దండేపల్లి: రాష్ట్రప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టింది. రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలు ఇచ్చి ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహించాలని నిర్ణయించి, దరఖాస్తులు స్వీకరించింది. మండలంలోని 31 గ్రామ పంచాయతీలు, దాని పరిధి గ్రామాల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఓబీఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నవారి నుంచి పంచాయతీ, మండల పరిషత్ అధికారులు దరఖాస్తులకు సంబంధించిన హార్డ్‌కాపీలతోపాటు ధ్రువపత్రాలు స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలవారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంబీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ల వారీగా వేరుచేశారు. వారిలో అర్హులను గుర్తించి రుణాలందించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేపట్టింది.

**చివరికి దక్కేదెవరికో?**

మండలవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారీగా విభజించి, వాటిని గ్రామస్థాయిలో ప్రాథమిక పరిశీలన చేశారు. దరఖాస్తుదారులకు రేషన్‌కార్డు ఉందా? వారు స్థానికంగా ఉంటున్నారా? మరెక్కడైన ఉంటున్నారా? అనే వివరాలతోపాటు గతంలో మరేదైన పథకంలో లబ్ధిపొందారా అనే దాన్ని గురించి ప్రాథమిక పరిశీలన చేశారు. పూర్తయిన వాటిని కార్పొరేషన్ల వారీగా విభజించి, సిబిల్ స్కోర్ పరిశీలనకు సమీప బ్యాంక్‌లకు పంపించారు. చివరకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నవారికే అందుతాయా? లేదా ప్రాథమిక అర్హత ప్రకారం కేటాయిస్తారా? అనే సందేహాలు దరఖాస్తుదారుల్లో నెలకొన్నాయి. కొంతమంది అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, అర్హుల జాబితాలో తమ పేర్లు ఉండేలా చూడాలంటూ కోరుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే సిబిల్ స్కోర్ ఆధారంగానే బ్యాంకర్లు రుణం అందిస్తారేమోనన్న సందేహాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క జూన్ మొదటి వారంలోనే రుణాలిచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఏది ఏమైన యువ వికాసం చివరకు ఎవరికి దక్కుతుందో పంపిణీ చేస్తేగాని తెలియడం లేదు.

**ప్రాథమిక పరిశీలన పూర్తయింది**

రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన ప్రాథమిక పరిశీలనను పంచాయతీ కార్యదర్శులు పూర్తిచేశారు. సిబిల్ స్కోర్ పరిశీలనకు సమీప బ్యాంకులకు దరఖాస్తులను పంపించాం. ఆ ప్రక్రియ పూర్తవగానే మండలస్థాయి కమిటీలో చర్చించి నివేదికను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు పంపిస్తారు. తుది జాబితా రాగానే గ్రామాలవారీగా అర్హుల జాబితా ప్రకటిస్తాం.

– ప్రసాద్, ఎంపీడీవో, దండేపల్లి

## బస్తీ దవాఖానాతో మెరుగైన వైద్యం

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి


బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

చెన్నూర్: మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు బస్తీ దవాఖానాను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వెనుక రూ.13 లక్షల నిధులతో నిర్మించిన బస్తీ దవాఖానాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యసిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యసిబ్బంది రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను ఆదేశించారు. వైద్యులు సత్యనారాయణ, లక్ష్మీప్రసన్న, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి**

చెన్నూర్: ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన చెన్నూర్ మున్సిపాలిటీ, మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకం రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందిస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం సంబంధించి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల లోపు ఎలాంటి సిబిల్ స్కోర్ లేకుండా ఇస్తామన్నారు. చెన్నూర్ మున్సిపాలిటీ, మండలంలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**రోడ్డుకు మరమ్మతు చేయాలి**

కోటపల్లి: మండలంలోని ఆలుగామ నుంచి బొప్పారం వరకు, ఆలుగామ నుంచి లింగన్నపేట గ్రామాల మధ్య రోడ్డుకు మరమ్మతు చేయాలని జనగామ, ఆలుగామ మాజీ సర్పంచులు గట్టు లక్ష్మణ్‌గౌడ్, కుమ్మరి సంతోశ్ కోరారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. త్వరలో రోడ్డు నిర్మాణం బాగు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్‌లు తెలిపారు. నాయకుడు వెంకటస్వామి ఉన్నారు.

## ఉద్యోగ విరమణ సహజం

- కలెక్టర్ కుమార్ దీపక్


రవీందర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాలఅగ్రికల్చర్: ప్రజలతో మమేకమై సేవలందించే ప్రభుత్వ ఉద్యోగి తన జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు పోటు రవీందర్‌రెడ్డి ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న నేపథ్యంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా అధికారులతో కలిసి ఆయన్ను శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమన్నారు. రవీందర్‌రెడ్డి విధుల్లో నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభ్యర్థిని ప్రకటించేందుకు మీరెవరు?


మాట్లాడుతున్న సత్యపాల్‌రావు

కాసిపేట: మండలంలోని దేవాపూర్ సిమెంట్ కంపెనీ గుర్తింపు ఎన్నికల్లో ఆదివాసీ సంఘం తరఫున అభ్యర్థిని ప్రకటించేందుకు ఎమ్మెల్యేలు వినోద్, వెడ్మ బొజ్జు, వివేక్ వెంకటస్వామి ఎవరని ఆదివాసీ సంఘాల నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం రాత్రి దేవాపూర్‌లో గుర్తింపు సంఘం పోటీదారుడు సత్యపాల్‌రావు, ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేలా ఎమ్మెల్యే బొజ్జు వ్యవహారం ఉందని, అభ్యర్థిని ప్రకటించడం సరికాదన్నారు. బడా వ్యాపారవేత్తల చేతుల్లో కీలుబొమ్మగా మారి ఇలా ప్రవర్తించడం, డబ్బుల మాయలో స్థానికేతరులను ప్రోత్సహించడం దారుణమన్నారు. కంపెనీ అమ్మకానికి పెడితే ఒక్క ఎమ్మెల్యే రాకుండా నేడు యాజమాన్య తొత్తు అభ్యర్థిని ప్రకటించడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యేలు వినోద్, వివేక్‌వెంకటస్వామి రాజకీయంలో తమ వ్యాపార ధోరణి చూపిస్తున్నారని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు సిడాం అచ్యుతరావు, ఆడ కృష్ణరావు, కోంరం జనార్దన్, కొమ్ముల బాపు, కోవ ధర్మరావు, రొడ్డ కిష్టయ్య, కనకరాజు, రాందాస్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా నేతలు


జగదీశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవో నాయకులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ను ఆ సంఘం జిల్లా నాయకులు శుక్రవారం కలిశారు. జగిత్యాల జిల్లా కోటిలింగాల క్షేత్రాన్ని దర్శించుకున్న ఆయనను జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడియారం శ్రీహరి, రామ్మోహన్ కలిసి ఇటీవల మరణించిన టీఎన్జీఓస్ లక్సెట్టిపేట అధ్యక్షుడు చంద్రమౌళికి రావాల్సిన బకాయిలు త్వరగా ఇప్పించాలని విన్నవించారు.

## ప్రపంచ పొగాకు నిరోధక దినం పోసర్ ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ తదితరులు

పాతమంచిర్యాల: ఈ నెల 31న పొగాకు నిరోధక దినం సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పోస్టర్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హరీష్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు నమలడం, పొగ పీల్చడం వల్ల అనర్థాలు సంభవిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి ప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్ నాయక్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి


వినతిప్రతం సమర్పిస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. బీసీ ఫెడరేషన్‌కు పాలక మండలిలు ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, నామినేటెడ్ పదవులలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, చెలిమెల అంజయ్య, కీర్తి భిక్షపతి, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

మంచిర్యాలఅగ్రికల్చర్: ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా కన్వీనర్ చందు, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు అశోక్, గ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ రాజేశ్వరి, కావేరి రవి, సీఐటీయూ జిల్లా నాయకులు రాజలింగు, నాగజ్యోతి, ఆదివాసీ సంఘం నాయకురాలు సమ్మక్క పాల్గన్నారు.

### మూల్యాంకనానికి హాజరు కావాలి

మంచిర్యాలఅర్బన్: ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనానికి ఎగ్జామినర్‌లు విధిగా హాజరయ్యేలా చూడాలని డీఐఈవో అంజయ్య ఆయా కళాశాల ప్రిన్సిపాల్‌లకు సూచించారు. ఈ నెల 31న ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ, జూన్ 1న కామర్స్, కెమిస్ట్రీ జవాబు పత్రాల మూల్యాంకనం ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## యంత్రాల పనిగంటలు పెంచాలి

- జీఎం ఎం.శ్రీనివాస్


క్రేన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జీఎం శ్రీనివాస్, అధికారులు

శ్రీరాంపూర్: ఓపెన్ కాస్ట్ గనుల్లో యంత్రాల పని గంటలు మరింత పెంచుకోవాలని శ్రీరాంపూర్ జీఎం ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గనిలో రూ 5.26 కోట్లతో కొనుగోలు చేసిన 75 టన్నుల హైడ్రాలిక్ క్రేన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాల నిర్వహణ, మరమ్మతు సరైన సమయానికి చేయాలన్నారు. బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం సుశాంత్ సాహూ, ఏరియా ఎస్‌ఓటు జీఎం ఎస్.సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి షేక్ బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ అధికారి టి.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు కిషన్‌రావు, బద్రి బుచ్చయ్య, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ


లోగోను ఆవిష్కరిస్తున్న జీఎం దేవేందర్

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని సింగరేణి హైస్కూల్ 50 ఏళ్లు నిండిన సందర్భంగా ఏరియా జీఎం దేవేందర్ శుక్రవారం స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరించారు. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్, హైస్కూల్ కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పూర్వవిద్యార్థులు ఉన్నారు.

## 'సులభ్' కార్మికుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

శ్రీరాంపూర్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సులభ్ కాంప్లెక్స్‌ల్లో పనిచేసే కార్మికులు నిరసన తెలిపారు. శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించాలని, బోనస్, పీఎఫ్ అమలు చేయాలని, ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేశారు. అనంతరం ఏరియా జీఎం శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం, నాయకులు గజ్జి మల్లేశ్, రమేశ్, మంతెన లక్ష్మయ్య, రాజు, విజయలక్ష్మి, సుగుణ పాల్గొన్నారు.

### గుర్తింపు సంఘంతో నిర్మాణాత్మక సమావేశం

మందమర్రిరూరల్: ఏరియాలోని జీఎం కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ)తో జీఎం దేవేందర్ శుక్రవారం నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం నాయకులు ఏరియాలోని పలు కార్మిక సమస్యలు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థకు గుర్తింపు కార్మిక సంఘం సేవలు ఎంతగానో అవసరమన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించాలని తమ పరిధిలోని సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వో టూ జీఎం విజయ్‌ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, ఐఈడీ రాజన్న, గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ, మల్లేశ్, అక్బర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

శ్రీరాంపూర్: కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచి ఉపాధ్యక్షుడు జట్టి శంకర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆర్కే 5 గనిలో నూతనంగా ఎన్నుకున్న పిట్ కమిటీని గని మేనేజర్ సుధీర్‌కుమార్‌కు పరిచయం చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు భీమ్‌రావు, గరిగే స్వామి, జీవన్‌రావు, తిరుపతి రాజు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ

బెల్లంపల్లిరూరల్: మండలంలోని బుచ్చయ్యపల్లి పంచాయతీ పెద్ద దుబ్బ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం మహేశ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ రాంచందర్, నాయకులు ఉన్నారు.

### పంచాయతీ కార్యదర్శికి నివాళి

దండేపల్లి/కోటపల్లి: జన్నారం మండలం ఇందన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. ఆయన మృతిపట్ల దండేపల్లి, కోటపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ దండేపల్లి, కోటపల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటం వద్ద శుక్రవారం నివాళులర్పించారు.ఎంపీవో అక్తర్, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

### స్ట్రక్చరల్ సమావేశంలో పలు డిమాండ్లు

శ్రీరాంపూర్: సింగరేణి యాజమాన్యానికి, గుర్తింపు సంఘానికి మధ్య ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం జరిగింది. శుక్రవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు కార్మికుల డిమాండ్లను అధికారుల ముందు పెట్టి చర్చించారు. శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికుల పిల్లల కోసం సీబీఎస్ఈ సిలబస్‌తో కూడిన నూతన స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. కంపెనీ సెక్యూరిటీ గార్డులు పనిచేసే అన్ని చెక్‌పోస్టుల్లో కుర్చీలు, టేబుళ్లు సమకూర్చాలన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం, నస్పూర్ మనోరంజన్ సముదాయంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలన్నారు. నస్పూర్ కాలనీలోని డిస్పెన్సరీని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలన్నారు. ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాల కోరారు. ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, చర్చల ప్రతినిధులు కొమురయ్య, కిషన్‌రావు, ప్రసాద్‌రెడ్డి, నరసయ్య, శ్రీనివాస్, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, ఏజెంట్లు పాల్గొన్నారు.

### నాసిరకం పనిముట్ల సరఫరా


కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

శ్రీరాంపూర్: కార్మికులకు అధికారులు నాసిరకం పనిముట్లు సరఫరా చేస్తున్నారని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. శుక్రవారం ఆర్కే 5 గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్‌లు నాసిరకంగా సరఫరా చేయడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాణ్యమైన వాటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాలని అధికారులను కలిసి విన్నవించుకున్నారు. షేక్ బాజీసైదా, కిషన్ రావు, కొమురయ్య పాల్గొన్నారు.

### మెడికల్ బోర్డును నిర్వహించాలి

మందమర్రిరూరల్: సింగరేణి మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు జె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఏరియాలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గత ఆరునెలలుగా బోర్డు నిర్వహించలేదన్నారు. ఈవిషయంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. పార్వతి రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామస్వామి ఉన్నారు.